విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 23 ఫిబ్రవరి, 2025 4 పేజీలు

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పూర్తిస్థాయి బందోబస్తు

విశాలాంధ్ర–బ్యూరో నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన పురస్కరించుకొని అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన అనంతరం స్వయంగా ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా యస్పి జి.కృష్ణకాంత్, రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా వీపీఆర్ కన్వెన్షన్ హాల్ నందు పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయి బందోబస్త్ ను మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరిస్తూ బ్రీఫింగ్ నిర్వహించినయస్పి 900 మంది పోలీస్ అధికారులతో పకడ్బందీగా కట్టు దిట్టమైన భద్రతాఏర్పాట్లు పూర్తిగత వారం కందుకూరులో సీఎం పర్యటనలో బందోబస్తు బాగా చేసారని, ప్రతి ఒక్కరినీ అభినందించి, జిఎస్ఈ ప్రకటించారు. అదే ఉత్సాహంతో అప్రమత్తంగా ఉండి ఈ పర్యటనను కూడా విజయవంతం చేయాలని సూచించారు. ఫంక్షన్నకు విచ్చేయుచున్నారు కనుక ఎవరికీ ఇబ్బంది లేకుండా, సున్నితంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశాలు. అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా చూడాలి. ప్రధాన కూడళ్ళలో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చేసుకోవాలి. అందరూ సమయపాల

2లో

రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర–బ్యూరో నెల్లూరు: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం సంగం మండలంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగం మండల కేంద్రంలో 20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్‌ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 7480 కోట్ల రూపాయలు జమచేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32కోట్ల రూపాయలరైతుల సొమ్మును స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు 361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు10కోట్లు చెల్లించామన్నారు అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా,1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని, రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనపథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు.రైతులు భయాందోళనకు గురయ్యేలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. నూటికి నూరుశాతం రైతుల పక్షాల పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మార్చి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో సుమారు 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నులధాన్యం సేకరిస్తుండగా, 25 లక్షల ధాన్యాన్ని పిడిఎస్ బియ్యానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మూడు వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారందరికీ కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 1871 మందికి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని, అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు.

రైతుల ముఖాముఖీలో మంత్రి నాదెండ్ల: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా 30 లక్షల గోతాలను

2లో

అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలి

పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి: ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర–కావలి: ఐ లవ్ కావలి.. నేను కావలిని ప్రేమిస్తున్నాను.. ప్రతి ఒక్క అధికారి కావలి ప్రేమించాలి. ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలా. కావలి నియోజకవర్గంలో ఒక్క పూరిల్లు కూడా ఉండకూడదు. నేను ఈ ఐదేళ్లు ఏం చేశానో వచ్చే ఎన్నికల్లో గెలిస్తే నే నా క్యారెక్టర్ నాకు తెలుస్తుందిగృహ నిర్మాణ ప్రగతి అధికారుల సమీక్షలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి నియోజకవర్గంలో పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి పేదవాడిని గుర్తించి వారికి ఇల్లును మంజూరు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఆర్డీవో వంశీకృష్ణతో కలిసి గృహ నిర్మాణ ప్రగతిపై అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు కట్టించి ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణ ప్రగతి పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరు తో వైసిపి నాయకులు ఎన్నో అవినీతి అరాచకాలకు పాల్పడి అర్హత ఉన్న నిజమైన పేదవాడికి సొంతిల్లు లేకుండా మోసం చేశారన్నారు. మన ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి పేద వాడిని గుర్తించి కుల మతాలు పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లును మంజూరు చేయాలని ఆయన కోరారు. ఐ లవ్ కావలి.. నేను కావలిని ప్రేమిస్తున్నాను.. ప్రతి ఒక్క అధికారి కావలి ప్రేమించాలని,కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషించాలని, గృహ నిర్మాణంలో పేద ప్రజలకు అధికారులు తమ వంతు సహకరించాలని కావలి ప్రజల సమస్య లైన సీసీరోడ్లు, తాగునీరు, మురుగు కాలువలు, వీధిలైట్ల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశమైసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు..ప్రతి ఉద్యోగి కూడా పేదవాళ్లను ప్రేమించి పేదలకు

2లో

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతున్నాయని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొప్పుల అన్నపూర్ణ చినలాటిరిపు గ్రామం గుడ్లూరు మండలం 20,000 రూపాయలు కంపరాజు తరుణ్ రాజ్ పొట్లూరు గ్రామం గుడ్లూరు మండలం 2,50,803 రూపాయలు ఇండ్ల సుబ్బారావు బలిజిపాలెం గ్రామం కందుకూరు మండలం 30,000 రూపాయలు పాలేటి ఇసాక్, కోవూరు గ్రామం కందుకూరు మండలం 43,478 రూపాయలు పిటికిటి లక్ష్మీనరసింహం నాంచారమ్మ కాలనీ కందుకూరు పట్టణం 74,424 రూపాయలు షేక్ జాకీర్ హుస్సేన్ జనార్ధన్ కాలనీ, కందుకూరు పట్టణం 1,55,338 రూపాయలు షేక్ నాగూర్, ఖాజీపాలెం కందుకూరు పట్టణం 1,10,343 రూపాయలు చీమల మాలకొండయ్య తూర్పు వడ్డిపాలెం కందుకూరు పట్టణం 53,966 రూపాయలు తిరువీద్దెళ్ళ శిరీష, తుర్పుకమ్మపాలెం కందుకూరు పట్టణం 25,000 రూపాయలు దోరాడ్లా అనిల్ కుమార్ సాయినగర్, కందుకూరు పట్టణం 25,000 రూపాయలు దొండేటి హజరత్తయ్య పెంట్రాల గ్రామం లింగసముద్రం మండలం 37,292 రూపాయలు జాలరి చెన్న కృష్ణయ్య పోలినేనిపాలెం గ్రామం వలేటివారిపాలెం మండలం 23,920 కొంకా మనోహర్, వలేటివారిపాలెం గ్రామం

2లో

పూర్తిస్థాయి బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి) సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్‌పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పకహాజరుగా వుండాలి. ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయి. వివిఐపి కాన్వాయ్, కంటిన్ జెంట్ ప్లాన్ తో పాటు బందోబస్ట్ కూర్పు చేసి, ప్రధానంగా పార్కింగ్, ట్రాఫిక్ కాంపోనెంట్ తో పాటు అన్ని సెక్టార్ లు, రూట్, రూఫ్ టాప్ బందోబస్త్ లుపటిష్టంచేయడం జరిగింది.కల్వర్ట్ చెకింగ్, బాంబ్, డాగ్ స్క్వాడ్ లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్‌ఓపి కూంబింగ్లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వి.వి.ఐ.పి. వ్యతిరేఖ దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని ఆదేశాలు జారీ. ప్రతిఒక్కరూ మాన్ ప్యాక్‌ను గమనిస్తూ ఉండాలి.అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. డీ బ్రీఫింగ్ అయ్యేంత వరకు విధులలోనే ఉండాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలలో పూర్తి స్థాయి కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా యస్పి.ఈ బ్రీఫింగ్ కార్యక్రమంలో అడిషనల్ యస్పి (ఏఆర్) ముని రాజ, ఇంటిలిజెన్స్ అడిషనల్ యస్పి క్రిష్ణారావు, యస్పి నెల్లూరు రూరల్, కావలి, కందుకూరు, ఏఆర్ ట్రైనీ డి.యస్.పి.లు, ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఆర్ఐ, సబ్ ఇన్స్పెక్టర్స్, డాగ్ స్క్వాడ్స్, బీడీ టీమ్స్, స్పెషల్ పార్టీలు, హెూం గార్డ్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి) కావాల్సిన అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు.మనందరం కలిసి కావలి ప్రజలను కాపు కాసుకుందామన్నారు. ఈ ఐదేళ్లలో నేను ఎలా పరిపాలించానో నా క్యారెక్టర్ ఏమిటో రాబోయే ఎన్నికల్లో రెండోసారి నన్ను గెలిపించినప్పుడే నా క్యారెక్టర్ ఏంటో నాకు అర్థం అవుతుందన్నారు. కావలిలో అవినీతి రహిత పరిపాలనను అందించడమే నా లక్ష్యం అన్నారు. నివాస స్థలం కు, ఇల్లు నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి స్థలం ఇల్లు వచ్చేలా అధికారులు తమ నాయకుల సహకారంతో పేదవాడికి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, విజయ్ కుమార్, హౌసింగ్ ఈఈ ఎస్.మాధవరావు, కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, కావలి నియోజకవర్గం అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి) వలేటివారిపాలెం మండలం 20,000 రూపాయలు మొత్తం 13 మంది కలిపి 8,99,564 రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ అనారోగ్యానికి సంబంధించి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఎల్ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదెళ్ల వెంకట రమణయ్య, మచ్చు శ్రీను ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

పాటల పోటీ 24

విశాలాంధ్ర –కావలి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం ఉదయం వక్తృత్వ పోటీ, మధ్యాహ్నం సందేశాత్మక పాటల పోటీ లను రెడ్ క్రాస్ భవనం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరము జాతీయ సైన్స్ దినోత్సవమును పురస్కరించుకొని సైన్స్ పోటీలను నిర్వహించడమైనదని, విద్యార్థినీ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అవగాహనను పెంపొందించుటకు "ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కలిసి పని చేద్దాం!" మరియు "హరితవనాలు పెంచడంలో నేను ముందుంటా!" అనే రెండు అంశాలను వక్తృత్వ పోటీలకు ఇవ్వడం జరిగిందని, పై రెండు అంశాల పోటీలకు 27 స్కూల్స్ నుండి జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగంలో 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేసినారు. అదేవిధంగా మధ్యాహ్నం సందేశాత్మక పోటీల లో సీనియర్ మరియు జూనియర్ విభాగాల్లో నుండి విద్యార్థి విద్యార్థులు 155 మంది పాల్గొన్నారు. వక్తృత్వ మరియు పాటల పోటీలకు న్యాయ నిర్ణయతలుగా సి.శారద జాఫర్ కాన్, ఉమాశర్మ, రామచంద్రయ్య, శ్రీకర్ల, వెంకయ్య, చంద్రశేఖర్, ఎమ్. వి. ఎన్. ప్రసాద్ వ్యవహరించారు. ఈ

తాళ్లపూడి పిహెచ్‌సి పరిస్థితి ఏమిటి?

విశాలాంధ్ర-ముత్తుకూరు: గత ప్రభుత్వ హయాంలో మండలంలోని తాళ్లపూడి లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి ఏమిటని ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను జిల్లా వైద్యాధికారి సుజాత అడిగి తెలుసుకున్నారు. శనివారం ఆమె ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక వైద్యులతో మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు అయిన తాళ్లపూడి పి హెచ్ సి స్థితిగతులు,ఇంకా అక్కడ వైద్య ఆరోగ్య సేవలు ప్రారంభం కాక పోవడానికి కారణాలు ఏమిటితాళ్ల పూడి పి హెచ్ సిపరిధిలోని సిబ్బంది యొక్క విధులు రికార్డుల నిర్వహణపై సమీక్షించారు. లక్ష్యాలు చేరుకున్న పనులను యాపులలో నమోదు ప్రక్రియ విషయంలో సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఫీల్డ్ స్టాఫ్ అందిస్తున్న విధులను రికార్డులలో నమోదు, పుస్తకాల నిర్వహణపై సమీక్షించారు. లక్ష్యాలు చేరుకున్న విధులను యాపులలో నమోదు చేసే ప్రక్రియను సిబ్బందికి తెలిపారు. సిబ్బంది హాజరును ఆరాతీసినారు. రోగులకు అందిస్తున్న ఓపి సేవలు, రక్త పరీక్షలు, చేస్తున్న కాన్పులు తదితర అంశాలలో వరుసగా రెండు నెలలు ఏ గ్రేడ్ రావడం జిల్లాలో మొదటి ర్యాంక్ తో ముత్తుకూరు పి హెచ్ సి నిలవడాన్ని జిల్లా వైద్యాధికారి ఈ సందర్భంగా వైద్యాధికారులను అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులుదేవి కృప, తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చందన ప్రియ, సీనియర్ సహాయకులు శేషగిరి రావు, స్టాఫ్ నర్సులు మధుర వాణి, పవిత్ర, ఆదిలక్ష్మి, అరుణ, ఫార్మసి ఆఫీసర్ మమత, ఎల్‌టి నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన జ్యోతి 120 రోజులు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానికగుడ్లూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ స్కూల్ నందు అంగన్వాడీ కార్యకర్తలకు నాలుగవ రోజు శిక్షణ తరగతులు జ్ఞాన జ్యోతి 120 రోజుల అంగన్వాడి సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సామాజిక భావోద్వేగా అభివృద్ధి మరియు సామాజిక భాగస్వామ్యం అనే అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లాస్ బోధకులుగా టీ.చంద్రశేఖర్, వర ముని కుమార్, ఏ.విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఐసిడిసి సూపర్వైజర్లు కామేశ్వరి నీలాంబరి, గుడ్లూరు మండల ఎంఈఓ గోవర్ధన్ జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం రామ్మోహన్ పాల్గొన్నారు. ఏఎమ్ఓ సుధీర్ బాబు ఆ ట్రైనింగ్ క్లాస్ లను పరిశీలన చేసి అంగన్వాడీ కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో శ్రద్ధగా పాల్గొంటున్నారని ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలన్నీ చాలా బాగున్నాయని. మీరు విన్న ఈ క్లాసులను కింది స్థాయికి తీసుకువెళ్లి మెరుగైన కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఇంత చక్కగా క్లాసులు చెబుతున్న డిఆర్పిలను ఎంఈఓ గోవర్ధన్‌ని అభినందించారు.

స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తాం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరులో యువతలో క్రీడలను ప్రోత్సహించేందుకు స్టేడియం ఏర్పాటును పరిశీలిస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు టిడిపి మండల కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో స్థానిక వార్డు మెంబర్ ఎల్లంగారి ఎల్లయ్య ఆధ్వర్యంలో యువకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నేల మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయడం ఏర్పాటు చేస్తామంట శిలాఫలకం మాత్రమే వేసిందని, అయితే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం స్టేడియం కోసం స్థలాన్ని కూడా ఏర్పాటు చేసిందని అయితే స్టేడియం నిర్మాణం జరిగితే తెలుగుదేశం పార్టీకి ఆ గుర్తింపు వస్తుందన్న దురుద్దేశంతోనే అప్పటి వైసిపి మంత్రి దాని నిర్మాణాన్ని పట్టించుకోలేద న్నారు. అయితే ప్రస్తుతం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్టేడియం నిర్మాణానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత రవి, సుధాకర్, కళ్యాణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-కావలి: డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళ రావు నగర్ లోని తమ కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. కావలి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పి.పద్మావతి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ విద్యాదాత డి.ఆర్ పేరు మీద పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపడం బహు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్లవినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్,జవహర్ భారతి బి.యస్.సి నర్సింగ్ కాలేజ్ అధ్యాపకులు భాగ్యలక్ష్మి, మౌనిక గ్రేసి, విద్యార్థులు పాల్గొని తమ సేవలు అందించారు.

రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి) అందిస్తామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సంగంలో రైతులతో ముఖాముఖిగా మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చెప్పినవిధంగా జరగడం లేదన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, తేమశాతం పేరుతో ఎక్కువ కిలోల తరుగు తీసుకుంటున్నారని చెప్పారు. గోతాలు అందుబాటులో వుండడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ శాతానికే మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్లిప్పు ఇచ్చిన తరువాత మిల్లర్లను బతిమిలాడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ ఖర్చులు కూడా బాగా పెరిగిపోయాయని, గిట్టుబాటు ధర పెంచాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల పలు సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004వ సంవత్సరంలోతాను శాసనసభ్యుడిగా వున్నప్పటి నుంచే ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డితో మంచి అనుబంధం వుందని, తనను సొంత కుటుంబసభ్యుడిగా చూసుకుంటూ రాజకీయంగా తనను ఆనం కుటుంబం ముందుండి నడిపించిందని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆత్మకూరు అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి పట్టుదలతో, నిజాయితీతో పనిచేస్తున్నారని, వందల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నారని చెప్పారు. కుటుంబ నేపథ్యం వున్నప్పటికీ అంకితభావంతో పనిచేయడంతోనే ఇవన్నీసాధ్యమని నాదెండ్ల అన్నారు.

గత ప్రభుత్వంలో రైతుల బాధలు వర్ణనాతీతం: మంత్రి ఆనం

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుతో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంచి అనుబంధం వుందన్నారు. 1983లో నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్‌రావు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఈ ప్రాంతంలో ఆనాటి ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి హయాంలో ఆత్మకూరులో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారని, ఇప్పుడు తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా వుండడం, మంత్రిగా నాదెండ్ల మనోహర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పడిన బాధలు వర్ణనాతీతంగా మంత్రి చెప్పారు. ధాన్యం అమ్ముకోవాలంటే రైసుమిల్లుల వద్ద నాలుగైదు రోజులపాటు తిండితిప్పలు లేకుండా రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఆ ప్రభుత్వంలో పడిన కష్టాలు పడకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వం 90శాతం పూర్తి చేసిన సంగం, నెల్లూరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుందన్నారు. అయినా పూర్తిస్థాయిలో పనులు చేయలేదన్నారు. సంగం రోడ్డుకం బ్యారేజ్‌ని నిర్మించేందుకుతాను ఆర్థికమంత్రిగా 130 కోట్ల రూపాయలను మంజూరు చేస్తే కేవలం సంగం బ్యారేజ్‌ను మాత్రమే పూర్తి చేసి రోడ్డును నిర్మించలేదన్నారు. ఈ రోడ్డును పూర్తి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి వుందన్నారు. సీఎంతో కూడా ఈ విషయమై చర్చించినట్లు చెప్పారు. సంగంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గతంలో రాజకీయ కేంద్రంగా వినియోగించుకున్నారని, తాము రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బ్యారేజ్ వద్ద బ్రిడ్జిని పూర్తిచేయాలని, ఆత్మకూరులో వున్న ఐటిఐ కళాశాలను సంగంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.

రైతుల ప్రయోజనాలే ఎన్‌డిఏ ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ వేమిరెడ్డి

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసంకేంద్రప్రభుత్వభాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారని, 11 మిలియన్ టన్నుల ధాన్యం పండే అవకాశం వుందన్నారు. ఈ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు జిల్లాలో వ్యవసాయ గోడౌన్‌లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 78 సహకార సంఘాలు వున్నాయని, వీటి పరిధిలో దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం విక్రయించుకునేందుకు జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతుకు మంచి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప, ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు, సంగం పిఏసిఎస్ ఛైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం, సిఇవో దస్తగిరి అహ్మద్, తహశీల్దార్ సోమ్లానాయక్, సర్పంచ్ రమణమ్మ పాల్గొన్నారు.

ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో మెగా సైన్స్ గెలాక్సీ ఎక్స్‌పో-2025

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతీ నగర్‌లో ఉన్న ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ నగర్ సిఐ కె.సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సు సృజనాత్మకతకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడుతాయి అని చెప్పారు. అంతేకాక విద్యార్థులందరూ సెల్ఫ్ డిసిప్లిన్ నేర్చుకోవాలని చెప్పారు. సెల్ ఫోనులు అసలు చూడకూడదని విద్యార్థులకు సూచన ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓవెల్ పాఠశాలల చైర్మన్ ఆర్. వేణు, సీ.ఈ.ఓ ఆర్.ప్రమీల, జి.ఎం.మహదేవ్, డి.జి.ఎం. శ్రీనివాసులు, ఈడి బాలు జి.ఎం.ఏ సుధాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్.వేణు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న వినూత్న ఆలోచనలను వెలికి తీయడానికి ఇది ఒక మంచి వేదిక అవుతుం దని చెప్పారు. విద్యార్థులు జియో థర్మల్ ఎనర్జీ పవర్ ప్లాంట్, డ్రిప్ ఇరిగేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, మేకింగ్ ఆఫ్ స్టెతస్కోప్, డిసెక్షన్ ఆఫ్ ఎర్త్ వాం, మాగ్నెటిక్ రొటేషన్ వంటి వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. మొబైల్ పోలో భాగంగా విద్యార్థులు రామాయణం, మహాభారతంలోని చిన్నచిన్న ఘట్టాలను ప్రదర్శిం చడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ ఇటు వంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులను శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతగానో దోహదపడు తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం. సునీల్, ప్రైమరీ ఇన్చార్జి ఎం.రమాదేవి, హై స్కూల్ ఇంచార్జ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలోని కొత్త హరిజనవాడ లో ఈ నెల 3వ తేదీన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళ్ళు, ఇంట్లో వస్తు వులు బంగారు డబ్బు కాలిపోయిన వారి కుటుంబ సభ్యులను శనివారం ఉదయం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగ య్య మాదిగ వారిని పరామర్శించి వారికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారికి అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి మెరుగైన సహాయం అందించే విధంగా వెంకటగిరి నియోజక వర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ వారికి ఆర్థిక సాయం అందించాలని జిల్లా కలెక్టర్‌కి లెటర్ ఇవ్వడం జరిగిందని ఈ లెటర్‌ను సోమవారం కలెక్టర్‌కి అందిస్తామని గోవింద రంగయ్య మాదిగ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాపూరు మండల అధ్యక్షులు మద్దూరి శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు నివాస్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తం గా పారిశుద్ధ్యంపై ప్రత్యే క డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండ ల కేంద్రమైన మను బోలు పంచాయతీ కార్యదర్శి గురుడయ్య ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌తో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ఈ కార్యక్రమం చేపట్టార న్నారు. గ్రామంలో వాడవాడలా కార్యదర్శి, సిబ్బంది తిరిగి చెత్తను కూర్చి పారేశారు. మండల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా తిరిగి 90 శాతం పారిశుద్ధ్యం జరిగేలా గ్రామంలో చెత్త సంపద కేంద్రం ఉందని ప్రజలకు తెలియజేయాలన్నారు. పరిశుద్ధం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న మండల అధికారుల పట్ల ప్రజలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని కేసమనేనిపల్లి, చీపినాపి, తోపుగుంట గ్రామాలలో రైతులకు జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వారు పోషకాహార ధాన్యాలు, కోత అనంతరం యాజమాన్యం మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైతులు పంట మార్పిడి పద్ధతిని, వేసవి దుక్కులను అవలంబించాలని తద్వారా చీడపీడల బాధ కూడా తగ్గించవచ్చని తెలియచేశారు. రైతులు ప్రస్తుతం పోషక ధాన్యాలు అయినటువంటి జొన్న, మొక్కజొన్న, సజ్జ వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. జొన్నల్లో స్టేజ్ 5 రకాన్ని సాగుచేసినట్లు అయితే కోత అనంతరం విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉందని సూచనలు ఇచ్చారు. విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేయుటకు ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని, పంట వేసే ముందు పశువుల ఎరువు, కోళ్ళ ఎరువు, రొయ్యల ఎరువు, వేప చెక్క, పచ్చి రొట్టె ఎరువులు వేయాలని , తద్వారా భూమి సారం పెరిగి,మొక్కలకు పోషకాల లభ్యత పెరుగుతుందని, పంట ఆరోగ్యంగా వస్తుందని తెలియజేశారు. వేరుబోట్లపల్లి గ్రామంలోని వరి, పచ్చి సెనగ పొలాలు సందర్శించి పంటలను ఆశించిన చీడపీడలు, వాటి నివారణ చర్యలు తెలియజేశారు. తదుపరి చీపినాపి గ్రామంలోని కంది పొలాన్ని సందర్శించి, పోడ్ పై నివారణకు తయోక్లోప్రైడ్ మందును పిచికారి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా ఎటువంటి పథకాలు, రాయితీలు, పనిముట్లు రైతులకు రావాలంటే రైతు రిజిస్ట్రేషన్ ద్వారా విశిష్ట ఐడిని చేయించుకోవాలని తెలిపారు. కావున తప్పనిసరిగా ప్రతి రైతు వారి రైతు సేవా కేంద్రాల వద్ద ఉన్న వివిఎ, విహెచ్‌ఎల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ జే.లక్ష్మి మాధవి,ఎఆర్ఎస్, పొదలకూరు శాస్త్రవేత్త వి.సురేఖ దేవి ,మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ ఎఇఒలు కె.చంద్ర శ్రీ, డి.రామకృష్ణ, వివిఎలు వై.చెంచయ్య, బి.కిషోర్ కుమార్,కె.వెంకట రత్నం, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

పొదుపు గ్రూపుల్లో ఎస్సీలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ప్రధానమంత్రి అనుసూచిత్జాతి అభ్యుదయ యోజన కింద పొదుపు గ్రూపుల్లోని ఎస్సీ సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒక్కో యూనిట్ విలువ2 లక్షలు,10 శాతం లబ్ధిదారుల వాటా, రూ.50 వేలు సబ్సిడీపీ యూనిట్ అయినా పెట్టుకునే అవకాశంప్రతి మండలంలో మూడు గ్రూపులకు రుణాలమంజూరు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్లతో పాటు ఐటీడీఏలను అలంకార ప్రాయంగా మిగిల్చారుప్రభుత్వ శాఖలతో పాటు పథకాలను మూలనపెట్టి జగన్ రెడ్డి ఈరోజు ఫలితం అనుభవిస్తున్నాడు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కార్పొరేషన్ల పరిధిలో సబ్సిడీలోన్ల పంపిణీ తిరిగి ప్రారంభ మైంది. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలన్నీ తిరిగి ప్రజలకుఅందుబాటులోకి రానున్నాయి ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచిస్తు న్నాను అని చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన అధికారులు తెలుగు దేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న చదలవాడ జేమ్స్ (57) శుక్రవారం సాయంత్రం గుడ్లూరు నుండి కందుకూరుకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సమయంలో గుండె పోటు రావడంతో కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కలువాయి: రాపూరు మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న, యం.భవాని కలువాయి ఇన్చార్జి ఎంపీడీఓ శనివారం రోజు బాధ్యతలు స్వీకరించారు, మండలంలో ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు.

బాలికపై లైంగిక వేదింపులు కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని ఒక బట్టల షాపులో పని చేస్తున్న మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులో ఒక వ్యక్తికి జీవిత ఖైదు శిక్ష,రూ. 27,000 జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా పోక్సో కోర్టు జడ్జి సిరిపిరెడ్డి సుమ శుక్రవారం తీర్పు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కావలి పట్టణంలోని వైకుంఠపురం ప్రాంతానికి చెందిన ముప్పాల సాయి కిషోర్ అనే వ్యక్తి మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా కలిశాడు. అనంతరం బాలిక పట్ల జుగుప్సాకరంగా ప్రవర్తించాడు. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు కావలి పట్టణంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో 2017లో ఫిర్యాదు చేశారు. భాధితురాలైన మైనర్ బాలిక ఎస్సీ కావడంతో అప్పట్లో ఎస్సీ, ఎస్టీ సెల్ -1 డీఎస్పీ ఇ.శ్రీనివాసులు దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసి, సాక్ష్యాలను పొందుపరిచారు. ఈ కేసును విచారించిన జడ్జీ శిక్ష ఖరారు చేస్తూ తీర్పు ప్రకటించారు. ఈ కేసును కోర్టులో వాదించడంలో ప్రతిభకనపరిచిన స్పెషల్ పీపీ కాకుటూరు రమేష్‌రెడ్డి, కేసు విచారణతో పాటు సాక్ష్యాలు పొందుపరచడంలో ప్రతిభ కనపరిచిన డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, కేసు మోనటరింగ్ పోక్సో కోర్టు లైజన్ ఆఫీసర్, సాక్షులను కోర్టులో హాజరుపరిచి ప్రాసిక్యూషన్‌కు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ వై.రవి లను ఎస్పీ జి.కృష్ణకాంత్ అభినందించారు.గుడ్ ట్రైయిల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి ముద్దాయిలకు కఠిన శిక్ష పడేలా చేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ కు భాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

కామ్రేడ్ పంతగిరి రాఘయ్యను హత్య చేసిన హంతకులను అరెస్టు చేయాలి

- డి పి పోలయ్య

విశాలాంధ్ర-రాపూరు: భూపోరాట యోధుడు కామ్రేడ్ పంతగిరి రాఘవయ్యను హత్య చెసిన హంతకులను వెంటనే అరెస్టు చెయ్యాలని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు డిపి పోలయ్య తెలియచేశారు. మైనింగ్ మాఫియా కబంధ హస్తంలోని భూమిని పేద ప్రజలకు భూపోరాట ముతో 76 ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలని కామ్రేడ్ పంతగిరి రాఘయ్య పోరాడుతున్నారని ఆ భూములను కాపాడుకో వాలని అగ్రకుల భూస్వామ్య పెత్తందారీ శక్తులు మైనింగ్ యాజమాన్యం కలిసి 2014 ఫిబ్రవరి 22వ తేదీ అత్యంత దారుణంగా హత్య చేయబడ్డారని డిపి పోలయ్య తెలియజెసారు. సైదాపురం మండలంలోని తమ్మల తలుపూరు చావటిప్పలోని కామ్రేడ్ పంతగిరి రాఘయ్య స్థూపానికి 11వ వర్ధంతి సందర్భంగా ఏఐకెఎంఎస్ నాయకుడు వెంకటయ్య అధ్యక్షతన ఏఐకెఎంఎస్, ఐఎఫ్‌టియు యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు డిపి పోలయ్య మీడియాతో మాట్లాడుతూ తుమ్మల తలుపూరు గ్రామం లోని భూస్వాముల ఆక్రమణ లోని400 ఎకరాలు ఫారెస్ట్ శాఖ ఆక్రమణ లోని 75 ఎకరాలు కనకదుర్గా ఉమా మహేశ్వర మైకా గని ఆక్రమణలో వున్న 76 ఎకరాలు ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని నిరవధికంగా పెద్ద ఎత్తున కామ్రేడ్ పంతగిరి రాఘయ్య ఆధ్వర్యంలో ఉద్యమం నడిచిందన్నారు. ఈ భూములను పేదలకు పంపిణీ కాకుండా చేయాలని ఉద్యమాన్ని అణచి వేయాలని ఈ గ్రామ మాజీ వి ఆర్ ఓ పెత్తం దారిగా వున్న వెంకటయ్య నాయుడు, మైకా గని యజమాని భాస్కర్ రెడ్డి శేఖర్ రెడ్డిలు హత్య చేయించా రని వీరిపై హత్య కేసు కూడానమో దైందన్నారు. నేటి వరకు పంతగిరి రాఘయ్యను హత్య చేసిన నింది తులను అరెస్టు చేయలేదని ఆరోపించారు. కామ్రేడ్ పంతగిరి రాఘయ్య లేని లోటు తీరదని ఆయన ఆశయాలను నెర వేరుస్తామ న్నారు. అనంతరం ఐఎఫ్‌టియు నాయకులు కె.రమేష్ మాట్లాడుతూ పంతగిరి రాఘయ్య ను దారుణంగా హత్య చేసిన దుర్ఘటన 11 సంవత్సరాలు అవుతున్నా ఈ హంత కులను కుట్ర దారులను ఇంత వరకు అరెస్టు చేయలేదన్నారు. హత్యను యాక్సిడెంట్‌గా మార్చే కుట్ర నాటి ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వాల వరకు జరుగుతోందన్నారు. ఈ కేసు పై హై కోర్టు లో ఫిల్ వేయటం జరిగిందన్నారు. ఈ హత్య చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించేంత వరకు ఏఐకెఎంఎస్ శక్తి వంచన లేకుండా పోరాడుతుందన్నారు. పిఓడబ్ల్యు మహిళా నాయకురాలు బి.మమత మాట్లాడుతూ కామ్రేడ్ రాఘయ్య ఆశయాల్లోని భూ పోరాటాలు కొనసాగించి పేదలకు భూ పంపిణీ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటయ్య, వేణయ్య, యశోదమ్మ, ఇంద్రమ్మ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బింధు మీనన్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ప్రముఖ న్యూరాలజీ వైద్యురాలు, నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ బింధు మీనన్ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన 15వ ఆసియా ఓషియానియన్ ఎపిలెప్సీ సదస్సులో ఆ సంస్థ ఛైర్మెన్ జాన్ డబ్ల్యు దునే చేతుల మీదుగా ఆసియా ఓషియానియన్ అవుట్ స్టాండింగ్ అచీవ్ మెంట్ ఎపిలెప్సీ అవార్డును డాక్టర్ బింధు మీనన్ అందుకున్నారు. మూర్ఛ రోగం నివారణకు గాను ఆమె చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఏఓఈసీ సంస్థ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. మూర్ఛ వ్యాధిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం, ఉచితంగా వైద్య సేవలు అందించడం, మూర్ఛ వ్యాధి నివారణకు పరిశోధనలు చేయడం తదితర అంశాల్లో డాక్టర్ బింధు మీనన్ చేస్తున్న సేవలనుఈ సందర్భంగా ఏఓఈసీ ఛైర్మెన్ జాన్ డబ్ల్యు దునే కొనియాడారు. మూర్ఛ వ్యాధి నివారణకు డాక్టర్ బింధు మీనన్ విశేష కృషి, ఇండియన్ ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి) అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న డాక్టర్ బింధు మీనన్ మూర్ఛ వ్యాధుగ్రస్తులను సంరక్షించడంలో ముందుంటున్నారు. అంతే కాకుండా మూర్ఛ వ్యాధిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. న్యూరాలజీ ఆన్ వీల్స్ పేరుతో ఓ చిన్నపాటి వైద్యశాల లాంటి వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్తూ నిరుపేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మూర్ఛ వ్యాధిగ్రస్తులకు మరియు రోగ లక్షణాలు ఉన్నవారికి డాక్టర్ బింధు మీనన్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు.దిని ద్వారా వేల మంది మూర్ఛ రోగులు నేడురోగం నుండి పూర్తిగా కోలుకున్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి తిరుచ్చి పల్లకి సేవ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30. కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానా ర్చకులు, వేదపండితుల మంత్రోచ్చర ణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపా లంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభ వంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సర ఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీని వాసులరెడ్డి ప్రత్యక్ష పర్య వేక్షనలో నిర్వహించడం జరిగింది.

శివరాత్రి పర్వదినాల్లో అద్భుతం

- శివలింగంపై నాగరాజు పడక విప్పి

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలులో శివలింగం పై నాగరాజు పడక విప్పి అలానే చూస్తుండి పోయింది. పూజారి మాత్రం శివ స్తోత్రం పఠిస్తూ ఉండిపోయారు. మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలిసి ఉన్న విశ్వనాథ స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద ఆ అద్భుతం జరిగింది. పూజారి శ్రీనివాసులు నిద్రిస్తున్న సమయంలో నాగరాజు పక్క నుంచి వెళ్లి పెద్ద శబ్దం చేయటంతో ఉలిక్కిపడి లేచిన పూజారి, ఆ తర్వాత నాగరాజు శివలింగంపై పడగవిప్పడం చూసి స్తోత్రం చదవడం మొదలు పెట్టాడు.

ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి

విశాలాంధ్ర-మనుబోలు: ఆటోను కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మనుబోలు హైవే పై శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కొమ్మలపూడి రోడ్ కొండూరు సత్రం మధ్యలో జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొనడంతో వెంకటాచల మండలం కసుమూరు గ్రామానికి చెందిన కొండపాక సీనయ్య 49 అక్కడికక్కడే మృతి చెందాడు. మనుబోలు ఎస్సై రాకేష్ సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి చక్కదిద్దారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలోనే సర్వేపల్లి సమస్యల్లో టాప్

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పెషల్ గ్రీవెన్స్ పరిష్కార వేదికలను వచ్చిన సమస్యలను రాష్ట్రంలోనే సమస్యలు అధికంగా ఉన్న నియోజకవర్గం సర్వేపల్లి టాప్ వన్‌లో ఉందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ పరిష్కార వేదికలు నిర్వహిస్తుంటే ఇప్పటివరకు జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌లో సర్వేపల్లి నియోజకవర్గంలోనే సమస్యలు అధికంగా ఉన్నట్టు రికార్డు నమోదయిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో లెక్కకు మించి అరాచకాలు, నియోజకవర్గంలో సమస్యలు పెరిగిపోయాయన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని పొదలకూరు, మనుబోలు, వెంకటాచలంలలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇప్పటికే 2,267 అర్జీలు రావడం జరిగిందన్నారు. అలాగే ముత్తుకూరు తోటపల్లి గూడూరు మండలాల లెక్కలు ఇంకా రావాల్సి ఉందన్నారు. ఇది కాకుండా ఇప్పటికే జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల దినములలో ఇప్పటికే ఒక్క సర్వేపల్లి నియోజకవర్గం నుండి 5,333 అర్జున్ రావడం జరిగిందన్నారు. దీంతో పోల్చుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలపై వచ్చిన అర్జీలను చూస్తే రాష్ట్రంలో సర్వేపల్లి నియోజకవర్గం సమస్యల్లో మొదటి స్థానంలో నిలబడిందని ఆయన తెలిపారు. ప్రతి అర్జీని ఆన్లైన్ చేస్తున్నామని అర్జీకి సంబంధించి సమస్య పరిష్కారం కూడా బాధితులకి చేయడం జరుగుతుందన్నారు. మూడో సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో నాకు 2267 అర్జీలు వచ్చాయన్నారు. ఆ తర్వాతి స్థానంలో 1000 అర్జీలతో ఆత్మకూరు ఉందన్నారు. ముత్తుకూరు ప్రత్యేక గ్రీవెన్స్ తర్వాత సర్వేపల్లి ఎమ్మెల్యే లాగిన్‌లో అర్జీల సంఖ్య 2,500 దాటిపోతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు మంజూరు చేయడంతో పాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్నామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేసామన్నారు. మత్స్య కళాశాలలో విద్యార్థులకు వసతుల కల్పనకు రూ.5.95 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఏఎస్పీడి, నెల్లూరు జిల్లా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాంగణంలో కందుకూరు డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో గల ప్రధానో పాధ్యాయులకు, ఏపి మోడల్ స్కూల్, కేజిబివిల ప్రిన్సిపాల్స్ కు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆర్జేడీ లింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు, డిసిఈబి సెక్రటరీ రామ్ కుమార్, ఏఎంఓ సుదీర్ బాబు, కందుకూరు, ఆత్మకూరు ఉప విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జానకిరామ్, 7 మండలాల ఎంఇఒలు, డివిజన్ లోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ వామపక్షాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వామపక్షాలు మండిపడ్డాయి. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వామపక్షాలు సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ డెమోక్రసీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మన పక్క రాష్ట్రమైన తమిళనాడుకు చెందిన వారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోడలని అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చే బడ్జెట్లో దారుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఎంతవరకు న్యాయమని వారు విమర్శించారు. పెరుగుతున్న ధరల ప్రకారం ఆదాయం తక్కువ ఇస్తూ పలు రకాల పనులతో జనాలను రాష్ట్ర ప్రభుత్వాలు పట్టిపీడిస్తున్నాయని వారు మండిపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మధ్యతరగ చట్టబద్ధమైన హామీ కల్పించి వ్యవసాయ మార్కెట్ జాతీయ విధానము ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపుల 50 శాతం పెంచాలని, పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలని, వృద్ధాప్యంలో ఇతర సామాజిక భద్రత ప్రయోజనాల కోసం కేంద్రం కేటాయింపులు పెంచాలని వారు తదితర అంశాలపై డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, సిపిఎం నాయకులు ఎస్ఎ గౌస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే.మురళి, వై.ఆనందమోహన్, సిఐటియు నాయకురాలు సల్మా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, సిపిఐ నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మచారి, నీలిశెట్టి నరసయ్య, కోటేశ్వరరావు, ద్రోణాదుల ఆదినారాయణ, ఉప్పుటూరి మాధవరావు, సిపిఎం నాయకులు మున్ని, రాయుడు, సిపిఎంఎల్ డెమోక్రసీ నాయకులు మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సెకీ ఒప్పందంపై ఏపీఈఆర్సీ నివేదిక చంద్రబాబుకు చెంపపెట్టు

-మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: కేంద్రప్రభుత్వరంగ సంస్థ సెకీతో వైయస్ఆర్సీపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు సక్రమమేనని ఏపీఈఆర్సీ స్పష్టం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. నెల్లూరులోని క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఒప్పందాలపై చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియాలు దీనిపై గతంలో తాము రాసిన తప్పుడు వార్తలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాల కోసం ముందుచూపుతో సెకీతో ఆనాడు వైయస్ జగన్ తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రానికి తక్కువ రేట్లకే విద్యుత్ లభించిందని అన్నారు. సెకీ నుంచి 4 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుపై డిస్కంలకు ఏపీఈఆర్సీ అనుమతిం చింది. గతంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం పారదర్శకంగా జరిగిందని దీనితో మరోసారి స్పష్టమైంది. రాష్ట్ర ప్రజలు, రైతుల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ సెకీ (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)తో చేసుకున్న ఒప్పందాలన్నీ సరైనవేనని, కొనుగోలు ఒప్పందం అత్యంత పారదర్శకంగా జరిగిందని ఏపీఈఆర్సీ స్పష్టం చేసింది. ఈ ఒప్పందం వెనుక అవినీతి జరిగిందంటూ అడ్డూఅదుపూ లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన చంద్రబాబు, ఎల్లో మీడియాకు ఇప్పుడు దీనిపై ఏం చెబుతాయని ప్రశ్నించారు. 2025-26లో సెకీ నుంచి 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్‌ను తీసుకోవడానికి ఏపీఈఆర్సీ డిస్కంలను అనుమతించడంతో ఇప్పటి వరకు ఈ ఒప్పందాలపై వైయస్ జగన్ మీద దుమ్మెత్తిపోసిన పచ్చ సైకోల నోర్లు మూతబడ్డాయి. జగన్ వ్యక్తిత్వం మీద మరక వేయాలని చూసిన వారు నవ్వులపాలయ్యారు. వైయస్సార్సీపీ ప్రతిష్టని దెబ్బతీయాలని ఎల్లో మంద చేసిన కుట్రలు బట్టబయలయ్యాయి. వైయస్ జగన్ చేసుకున్న ఒప్పందం కారణంగా ఇంటర్ ట్రాన్స్‌మిషన్ చార్జీ రూపంలో అదనపు భారం పడిందంటూ చేసిన ప్రచారాలన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. యూనిట్ రూ.2.49కే ఒప్పందం కుదుర్చుకో వడం ద్వారా రూ.1.10 లక్షల కోట్లను ఆదా చేసినట్టు రుజువైంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం అని తెలిసినా, దళారులు లేరని తెలిసినా.. వైయస్ జగన్ లంచాలను తీసుకున్నారని, అమెరికాలో కేసు నమోదైందని, ఏపీలోనూ కేసు పెడతామని ఆరోజు తెలుగుదేశం పార్టీ నేతలు రెచ్చిపోయారు. దీనిపై పూర్తి వివరాలతో మా నాయకుడు వైయస్ జగన్ వెంటనే స్పష్టత ఇచ్చారు. ఈ రోజు వైయస్ జగన్ చెప్పినవి నిజమేనని, అత్యంత పారదర్శకంగానే ఈ ఒప్పందాలు జరిగాయంటూ ఏపీఈఆర్సీ కూడా తేల్చి చెప్పింది. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు. వాస్తవాలను ప్రజలకు చూపించే దమ్ము ధైర్యం ఎల్లో మీడియాకు ఉందా అని సవాల్ విసురుతున్నా. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాకముందు రూ.29 వేల కోట్లు విద్యుత్ బకాయిలు ఉంటే, ఆయన దిగిపోయేనాటికి రూ. 86 వేల కోట్లకు పెంచారు. ఇలాంటి వాస్తవాలు ఎల్లో మీడియాకి రాసే దమ్ముందా? కనీసం మేం చెప్పేది వాస్తవం కాదని చెప్పగలరా? కూటమి పాలన చూసి ప్రజలు చీదరించుకుంటున్నారుఅని కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.